
అడల్ట్స్ ఓన్లీ కథ

# ఒక మంచి మలుపు

శ్రీపాద విజయలక్ష్మీప్రసా

శీతాకాలప్పొద్దు. ఐదున్నరకే దినకరుడు పశ్చిమాద్రికి పయనమవుతున్నాడు. ఊరు దాటి ఇసుక బాటలో నడుస్తున్నారు తమ పొలాలు, తోటలు చూపిస్తానన్న ప్రియతమ్‌తో సుప్రీతి, ప్రమీల. వద్దన్నా వినక, హైహీల్స్‌తో వచ్చిన సుప్రీతి, నడవలేక అవస్థపడుతూ, మధ్యలో పడబోతూ, ప్రియతమ్ మీద వాలిపోయి, అతడి భుజం పట్టుకు నడుస్తున్నది.

అతడి మేనత్త కూతురైన సుప్రీం చెన్నై నుండి వచ్చింది ప్రియతమ్ చెల్లెలి పెళ్ళికి వారం ముందుగా. సిటీ కల్చర్‌ని



పూర్తిగా వంటబట్టించుకున్నట్లున్న ఆమె ప్రవర్తన ప్రమీలకి కొంచెం ఇబ్బందికరంగానే వుంది. పద్దెనిమిదేళ్ళున్న ఆ పిల్ల వయసుకి మించి పెరిగిన బాడీతో, అది పల్లెటూరని ఆలోచించకుండా జీన్స్, టైట్స్‌తో తిరుగుతోంటే, వూళ్ళో వాళ్ళు వింతగానూ, కుర్రకారు ఆశగాను చూస్తున్నారు.

ప్రియతమ్‌తో సహా అందరూ ఆమెని 'చిన్నపిల్లగా' ట్రీట్ చేయటం ప్రమీలకి మరీ కంపరంగా వుంది. వచ్చింది మొదలు ప్రియతమ్‌ని అంటి పెట్టుకుని తిరుగుతూ, ''అసలు మా బావని నేనే కొట్టేద్దామనుకున్నా. పదేళ్ళు చిన్నదాన్నని వద్దన్నారు. ఏం చేయను? వచ్చే జన్మకన్నా ట్రై చేస్తాలే. ఇప్పటికి నీకొదిలేశా' అంటూ ముదురు మాటలు మాట్లాడుతోంటే, ప్రియతమ్‌తో సహా పెద్దాళ్ళందరూ పెద్దగా నవ్వుతూ, ఎంజాయ్ చెయ్యటం అరికాలి మంట నెత్తికెక్కినట్లుంది ప్రమీలకి.

'అసలు వారం రోజులు ముందుగా, ఈ పెళ్ళికి వదినతో కల్సి రాకుండా వుండాల్సింది' అనుకుంది. ఎలాగూ అతడితో పెళ్ళి సెటిల్ చేయబోతున్నారు కదా. ఈ వారంలోనూ, అతడినీ, వాళ్ళ ఫ్యామిలీ పద్ధతులని గురించి తెల్సుకోవచ్చన్న వదిన ప్రపోజల్‌కి ఇష్టపడి వచ్చింది ప్రమీల తల్లిదండ్రులని

## గొప్ప మలుపు

'మల్లీశ్వరి' చిత్రం తన కెరీర్‌కి గొ ) మలుపు కాగలదని కత్రినాకైఫ్ విశ్వసిస్తోంది. గ్లామర్‌తో అం ర్శీ ఆకట్టుకున్న కత్రినా ఇప్పుడు టాలీవుడ్‌లో సంచలన ! రోయిన్ అయిపో యింది. సురేష్ ప్రొడక్షన్స్ భారీ అంచనా తో నిర్మించిన 'మల్లీ శ్వరి' కత్రినాకి మంచి లైఫ్ ఇస్తుందని భ విస్తోంది. ఆమె ఆశలకి తగ్గట్టుగానే ఈ చిత్రం ఆడియో హిట్ కా దం ఆనందాన్నిచ్చిం దంటోంది. వెంకటేష్‌తో పాటూ ప్రభాస్ ఈమె నటిస్తున్న చిత్రం కూ చర్చనీయాంశ మైం . 'వర్షం' సినిమాతో ంచి ఫాలోయింగ్‌ని ంపాదించుకున్న ప్రభాస్‌తో నటించడం తనకి మరో ప్లస్ పాయింట్ అవుతుం దంటోంది. చూద్దాం.



ఒప్పించి.

ప్రమీల వదిన వనజకి బాబాయి కొడుకు ప్రియతమ్. బెంగుళూర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ప్రియతమ్ అన్నయ్య నాగరాజు అగ్రికల్చర్‌లో గ్రాడ్యుయేషన్ చేసి, తండ్రితోపాటు వ్యవసాయం చూస్తున్నాడు. ప్రియతమ్ చెల్లెలి పెళ్ళిలోనే, ప్రియతమ్, ప్రమీలల పెళ్ళి ఖరారు చెయ్యాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకున్నాయి. ప్రియతమ్‌నీ, వాళ్ళ కుటుంబ సభ్యుల గురించి తెల్సుకునే అవకాశ ముంటుందనే, ప్రమీల తండ్రి కూడా ఈ ప్రపోజల్‌కి ఒప్పుకుని కూతుర్ని కోడలు వనజ వెంట వారం ముందుగా పెళ్ళికి పంపాడు.

కానీ వీళ్ళ ప్రపోజల్‌కి ప్రమీల తల్లి ఒప్పుకోలేదు.

''అతడేమన్నా పరాయి సంబంధమా? కోడలికి బా రాయి కొడుకేగా? కొత్తగా అతడి రించి తెలుసుకోవాలిట? అది డగటమూ, మావగారూ, కోడలు వంత పాడటం బాగానే వుంది. మనకి బాగున్నా చూసే వాళ్ళేం అనుకుంటారు? ఇంకా ముహూర్తాలు కూడా పెట్టుకోలేదు. ఒకరనే మాట ముందుగా మనమే అనుకోవాలి'' అంటూ సణగటం మొదలెట్టింది.

''అత్తయ్యగారూ! ఇవి మీ రోజులు కాదు. ఎవరూ ఏమీ ముకోరు. పైగా మా బాబాయి, పిన్ని ప్రియతమ్ మరీ మరీ చెప్పారు కూడా రా. ప్రమీలని కూడా నాతో ఓ వారం ముందుగా తీసుకురమ్మని. తర్వాత ఎలాగూ జీవి మంతా వాళ్ళతోనే గడపాలి. కాస్త ముందుగా వా ళ్ళ అలవాట్లు, అభిరుచులు, పద్ధతులు ఆకళిం చేసుకుంటుంది తనుకూడా. నా విషయమే చూ ండి. మీ ఇంట్లో అలవాటుపడ్డానికి నాలుగునె ు పట్టింది. ఇలా రావడం వల్ల ప్రమీలకి ఆ స స్య రాదు'' వనజ అత్తగారికి సర్ది చెప్పింది.

ఈ ప్రయా ం వెనుక గల అసలు కారణాలను నెమరు వేసుక ది ప్రమీల మనసు. ఆమెకంటే ఏడాది ముంద ా పెళ్ళి చేసుకుని, కాపురానికెళ్ళిన ఆమె క్లాస్‌మే , ఫ్రెండైన హరితని కల్సింది పోయిన నెలలో వాళ్ళ పుట్టింట్లో ఫంక్షన్ కొచ్చిన సందర్భంగా. కొత్త కాపురాన్ని ఎంజాయ్ చేస్తున్నట్లు లేదు ఆమె వదనం. ఏదో చెప్పలేని లోటు అనుభవిస్తున్నట్లుంది. అది గమనించే తరచి తరచి అడగ్గా సడెన్‌గా అంది హరిత.

''ప్రమీ! నువ్వెరినన్నా ప్రేమించావా?''

''నీకు నేను పదేళ్ళుగా తెల్సు. ఆ ప్రశ్న ఇప్పుడు కొత్తగా అడగడంలో ఏదో బలమైన కారణం వుండి వుండాలనిపిస్తోంది. అదేంటో ముందు చెప్పు. డొంకతిరుగుడు మాటలు, ప్రశ్నలు వద్దు'' హరిత కళ్ళలో దేనికోసమో వెదుకుతూ అంది ప్రమీల.

''అదే నయమనిపిస్తోందే. రెండు గంటల చూపుల తర్వాత, పెళ్ళి పందిట్లో తాళికట్టించుకున్నాక, ఒకరిపై ఒకరికి వున్న ఎక్స్‌పెక్టేషన్స్ నిజమా కాదా అనేది లాటరీ. గాల్లో దీపముంచి, దేవుడా నీ మహిమ' అన్నట్లుంటుంది''

శూన్యంలోకి చూస్తూ హరిత అంటున్న మాటలు వింటుంటే ఆమె కాపురం గురించి ప్రమీలలో ఎన్నో సందేహాలు కదుల్తున్నాయి. ''ఇంతకీ నీ సంగతేంటో చెప్పు! ప్రేమించిగానీ పెళ్ళి చేసుకోనని దానివి. గుట్టు చప్పుడు కాకుండా ఎరేంజ్డ్ మ్యారేజ్ చేసేసుకున్నావు''

''అసలతడిని ఎలా అర్థం చేసుకోవాలో తెలీడంలేదే. చుట్ట పక్కాలలో, స్నేహితులతో అందరితో తానో గొప్ప పరోపకార పరాయణుడు, చాలా హెల్పింగ్ నేచర్ గలవాడుగా పేరు తెచ్చుకోవాలన్న తాపత్రయం. అడిగిన వాళ్ళకి, అడగని వాళ్ళకి 'నేనున్నది మీ కొరకే' అన్నట్లు ఏ సహాయం గావాలన్నా ముందుకు దూకుతాడు. ఆ తాపత్రయంలో తనగురించి, నా గురించి అస్సలు ఆలోచించరు. 'పరోపకార మిదం శరీరం' అన్నమాట అక్షరాలా పాటిస్తాడు. అతడిలోని ఈ వీక్‌నెస్‌ని అందరూ అందంగా కేష్ చేసుకుంటున్నారని అర్థం చేసుకోడు. పెళ్ళైన నెలకే తనకి వేలిడిచిన మేనత్త కూతురేదో ట్రైనింగ్ కని వచ్చి మాయింట్లో చేరింది. మూడు నెలల పాటు అదో హెడేక్. ఆమెని స్కూటర్ మీదెక్కించుకుని, ఆఫీస్ దగ్గర దింపటం, తేవటం, తను ఆఫీస్‌కి లేట్‌గా వెళ్ళటం, ఆమె సిటీ బస్ మీదెళ్తానన్నా వినకుండా, అదో డ్యూటీలా తగిలించుకున్నాడు. కొత్తకాపురంలోని సరదాలు, ప్రైవసీ మిస్సవుతున్నాయన్న ధ్యాసే లేదు. ఆఫీస్‌లో ఎవరికే సహాయం కావాలన్నా ఈయన్నే వాడుకుంటారు. ఇంట్లో ఫీవరొచ్చి నేను పడుంటే తన కొలీగ్ బావకి ఆపరేషనని, హాస్పిటల్ కెళ్ళి అర్ధరాత్రి రెండింటికి ఇల్లు చేరాడు. బంధుమిత్రులందరికీ అతడు చాలా మంచివాడు. కానీ నాకు మాత్రం తన అమూల్యమైన సమయాన్నే మాత్రం నా కోసం వెచ్చించనవసరం లేని భర్త మాత్రమే. ఇతగాడి బాబాయికి చుట్టాలందర్లోను గొప్పపేరుట. చాలా బంధుప్రీతిగలవాడు, పరోపకార పరా

...డు అని. ఇతగాడికాయన పోలిక, బు...లు వచ్చాయని మా అత్త మామలు మురిసిపోతా...గానీ ...ను నర్థం చేసుకోరు. పెదవుల మా...న ...కట్టిన నా అసహనం పెటిల్లున బద్దల...దో ...డు. ''నీది నేరోమైండ్ అనీ, కోపరేటివ్ ...ండ్ లేదనీ'' సర్టిఫికెట్లిచ్చాడు. కన్నుబోయే...ంత కాటుకెందుకన్నాను. తనకి మాలిన ధర్మమె...ుక న్నాను. బతికినన్నాళ్ళు అందరితో మంచి ...పిం చుకోవాలన్నాడు. ఇతడితో చాకిరీ చేయించు...ని, చాటున ఇతడ్ని ఓ వెర్రి వెంగళాయిగా చెప్పు...ని, నవ్వుకుంటున్నారు కొందరు. జీతంలో సగ...తన పరోపకార పరాయణత్వానికే ఖర్చయిపోత...ది. అడగనివాళ్ళు పాపాత్ముల్లన్నట్లు అప్పులిచ్చే...డు. కొన్ని రాని బాకీలని తెల్సినా సరే. రేపు ...లు పుట్టాక నా భవిష్యత్తు తల్చుకుంటే భయమేసే...ది. ''ప్రమీ! ప్రతి మనిషిలోను ఓ బలహీనతుం...ుం దంటారు'' నా భర్తలోని బలహీనత '...కం దూతి'. పెళ్ళికి ముందు చాలా బుద్ధిమం...డని అందరిచేతా ప్రశంసలందుకున్న అతడిలో...ఈ బలహీనత నాకు శాపమవుతుందనుకో...దు. నువ్వైనా నీతో జీవితం పంచుకోబోయే వ్య...లోని బలహీనతలని ముందుగా తెల్సుకుని వై...హిక బంధంలోకి దిగు. చేసుకోబోయే వ్యక్తి ...భిరు చులు, అలవాట్లే కాదు, బలహీనతలు కూడా తెలు

సుకోవాలని నా అనుభవం నేర్పింది''

★ ★ ★

తనకీ, వదిన వనజకీ కేటాయించిన ...లో సాయంత్రం ఐదు గంటలప్పుడు కిటికీ ...ట్లపై మోచేరు నాన్చి, కాఫీ తాగుతూ కిటికీ...ంచి దూరంగా కన్పిస్తున్న పచ్చటి చేలనూ, ప్ర...తినీ మైమరచి చూస్తున్న ప్రమీల ప్రియతమ్ భు...ంపై పూర్తిగా వాలిపోయి కుంటుతూ నడుస్తున్న సుప్రీతి, ప్రియతమ్‌లను చూసి నొసలు ...ట్లిం చింది. అతడు ఆమె నడుం చుట్టూ ఓ చేయి వేసి,

ఇంకో చేత్తో ఆమె పాదివి పట్టుకుని నడిపిస్తు న్నాడు. ఎత్తుగా ...రిగిన ఆమె వక్షస్థలం అతడికి పూర్తిగా ఆనుతో...ది. ఆ స్పర్శాసుఖాన్ని ఎంతగా ఆస్వాదిస్తున్నారో ...వారి వదనాలే చెబుతున్నాయి. కాల్లో ముల్లు బా...న్నా, అతణ్ణి హత్తుకున్న ఆనం దమే ఎక్కువైనా...పలవుతోంది సుప్రీతి. ప్రమీల మనసులో ఇప్పు...గుచ్చుకుంది ముల్లు. ఆ గది దాటి బయటికెళ్ళా...లన్పించలేదు.

''అమ్మా! ...పలేది? సుప్రీతి కొబ్బరితోట కెళ్దామంటే రాని...దిట- ఒంట్లో బాగాలేదా?'' అడుగుతున్నాడు.

''ముందు నా కాల్లో ముల్లు తీస్తావా? లేదా? నొప్పితో ఛస్తున్నా...'' విసుగ్గా అంది సుప్రీతి.

''అయినా ఆ ...హైహీల్స్‌తో ఎందుకు నడుస్తావు ప్రీతీ ఈ పల్లెటూ...్లో. ఇవి మీ సిటీలో లాగా తారు రోడ్లనుకున్నావా...'' అన్నది వనజ అక్కడే కుర్చీలో కూర్చు...టూ కొంచెం అసహనంగా, మందలింపుగా.

''అలా చెప్పు...్క. నేనెంత చెపుతున్నా విన కుండా, ఆ చెప్పు...్లో వచ్చింది. కాలు స్లిప్పయి, తుమ్మ ముల్లు గు...్చుకుంది'' అన్నాడు ప్రీతమ్ ఆమె పాదం తన ...తొడమీదుంచుకుని ముల్లు తీస్తూ.

ఇదంతా వనజ మనసులో

చిరాకునీ, అలజడినీ కల్గిస్తూ వుంది.

'ప్రమీలేం ...కుంటుంది ఈ సుప్రీతి ఆగడాలు? అయినా ప్రియ తమ్ మాత్రం ఆ పిల్లని కోప్పడవచ్చు కదా. ఏవిటో ప్ర...లని ముందుగా రమ్మ నకుండా వుండా...్సిందేమో! తనేంటో కొంచెం మూడీగా వుంది' మనసులో మథన పడ్తోంది వనజ.


సుప్రీతి తల్లి సుభద్ర, వనజ, ప్రియతమ్ తల్లి ముగ్గురూ డాబామీద వడియాలు పెడ్తున్నారు ఉదయం పదకొండు గంటలప్పుడు. కాబోయే పెళ్ళి కూతురు, సుప్రీతి ఇద్దరూ హాలులో వున్న పెద్ద వుయ్యాల బల్లపై కూర్చుని కబుర్లాడుకుంటు న్నారు. ప్రమీల గదిలో ఏదో ఇంగ్లీష్ నావెల్ చదువు కుంటోంది. వచ్చి అపుడే మూడురోజులైంది. పొడిమాటలు, పదిమందిలోను పలకరింపులు తప్పితే ప్రీతమ్ ఒంటరిగా కలవనే లేదు తనని. ఏకాంతంలో స్వీట్ నథింగ్స్ కాదు గదా అసలేదీ మాట్లాడకపోవటం కొంచెం అసంతృప్తిగానే వుంది ప్రమీలకి. కళ్ళు పుస్తకంలో వున్నా, ఆలోచనలు వేరుగా సాగుతున్నాయి. చిన్నగా దగ్గిన అలికిడికి తలెత్తి చూసి రవ్వంత సిగ్గూ, సంతోషం రెండూ ముప్పిరిగొన్నాయామెలో అప్పుడే లోనికొస్తున్న ప్రియతమ్‌ని చూసి.



## మార్పు లేదు

**కొంతమంది హీరోల చిత్రాలంటే ...య్యర్లు ఎంతో ఆసక్తి చూపి స్తారు. అలాగే మరికొన్ని సినిమాలు ఎం...త బాగున్నా వాటిని కొ...ా డానికి ముందుకిరారు. తమిళ హిట్ ...త్రం 'రక్తకన్నీరు' విష యంలో ఇదే జరిగింది. ఈ చిత్రాన్ని ...ఇప్పుడు మునిరత్నం నాయుడు తెలుగులో డబ్బింగ్ చేస్తున్నా...రు. వెరైటీ చిత్రాల్లో నటించే ఉపేంద్ర ఈ సినిమాలో హీరో...గా ఒకప్పటి గ్లామర్ తార రమ్యకృష్ణ హీరోయిన్‌గా నటిస్తో...ంది. ఈ చిత్రం చాలా బాగా వచ్చిందని తనకి మంచి పేరు తె...స్తుందని భావిస్తోంది రమ్య కృష్ణ. పెళ్ళి చేసుకున్నా ఈమె పెర్ఫార్మె...్స్‌లో ఎలాంటి మార్పు క...న్పిం చడం లేదంటూ ఆమె సన్నిహితులు సె...విస్తున్నారు.**

''ప్రమీలా! గోదారి గట్టునున్న కొబ్బరితో ..కు రా సాయంత్రం, సుప్రీతికి తెలీకుండా. ఆ ..షసికి తెలిస్తే తనూ తయారవుతుంది. ఒక్కతే ..తు రని అత్తయ్య బాగా గారం చేసింది. చాలా ..ల్లరి పిల్ల. మనల్ని అసలు ఏకాంతంగా వదలడమే ..దు. వచ్చినప్పటినుండీ చూస్తున్నా నీతో కొంచెం ..కాం తంగా గడపాలనీ, మాట్లాడాలనీ. నువ్వు క..ంచెం మూడీగా కన్పిస్తున్నావు. ఎనీథింగ్ రాంగ్? ..ందే హాలు సమస్యలు అన్నీ సాయంత్రం మా..ట్లాడు కుందాం ఓ.కె.'' అంటూ ప్రమీల బుగ్గమీ.. చిటి కేసి వెనుదిరిగాడు. తనువంతా వేయి వీణ..క్క సారి శృతిచేసినట్లు కంపించింది. నిండైన ..ర్సనా లిటీ, చురుకైన కళ్ళు, చిరునవ్వు చెదరని మె..ము, ఆకట్టుకునే రూపం. ఏ ఆడపిల్లైనా కో..కునే ప్రియతమ్ గురించి అడిగినప్పుడు వెంట.. తన ఇష్టాన్ని తెలిపింది ప్రమీల.



ఆమె మనసి..ప్రుడు కొంచెం తేరుకుంది. 'అయితే ప్రీతిని ..చ్చినప్పట్నుండీ అంటిపెట్టుకు తిరుగుతున్నా, ..తడిలో దురుద్దేశమేం లేదన్న మాట. ఆమెని ..న్నపిల్లలా ట్రీట్ చేస్తున్నాడన్న మాట. అంతే ..యుంటుంది. లేకుంటే పెళ్ళి చేసుకోబోతున్న.. ఎదుటే ఆ పిల్లతో ఎంతటి వర సైన పిల్లైతే మా..ం అంత చనువుగా వుంటాడా? ప్రీతిని బాధపెట్ట..ం ఇష్టంలేకనే ఆమె ఆగడాలన్నీ భరిస్తున్నాడన్నమా..ట' అని మనసుకి సర్దిచెప్పు కుంది. గదిలో ..ోర్ అన్పించి హాల్లోకి వచ్చింది. ప్రియతమ్ ..బుల్ మీద పెళ్ళి పర్చేజింగ్స్ తాలూకు లెక్క..రో చూసుకుంటుంటే సుప్రీతి వెనుకనుండి ..తడి కళ్ళు మూసి తమాషా చూస్తోంది. ఎత్తై..వక్షం అతడి వీపునకు స్పష్టంగా తగుల్తోంది.

''అబ్బ! ను..్య ప్రీతివేలే గానీ ఇక చేతులు తీయి'' అని ..ద్దుగా కసురుతున్నాడు ప్రియ తమ్. కళ్ళమీ..నుంచి చేతులు తీసి అతడి భుజాల మీద ..ేతులేసి ''బావా! సాయంత్రం ప్రోగ్రాం ఏంటి? గోదారి గట్టుకెళ్దామా? బోటు ఎక్కి లంక కెళ్దా..న్నావుగా. ఇంకా మూడ్రోజుల్లో పెళ్ళి వచ్చేస్తుంది. నీవింక బిజీ బిజీ. ఇవ్వాళ తీసికె ళ్ళాల్సిందే ఎట్టి ..రిస్థితుల్లోను'' మారాం చేస్తోంది ప్రీతి.

''రేపు తప్పకుండా వెళ్దాం. ..వ్వాళ నేను టౌన్ కెళ్ళాలి. ప్లీజ్. మా..ంచి ప్రీతికదూ! ఇప్పటికి నన్నొది లేయ్'' ..ు..లో వెనక్కి తలవంచి తన చేతు లతో ప్రీ.. బుగ్గలు నిమురుతూ అతడం టోంటే ..రిపోయిన నిప్పు తిరిగి గాలికి రగు ల్కొన్న..ట్లు మనసు మండిపోతోంది ప్రమీ లకి. ..పీతీ! నువ్వు చిన్న పిల్లవుగాదు. నాతో ..ంత చనువుగా వుండరాదు. వయ సొచ్చిన ఆడపిల్లవి. నీ లిమిట్స్‌లో నువ్వుండాలి' అని పెద్దవాళ్ళు చెప్పరు సరిగదా! ఇతడైనా చెప్పడెం దుకు? ఒక్కసారి ఇతడు స్ట్రిక్టుగా వార్నింగ్ ఇస్తే ప్రీతి అతడి మీద పడుతూ అంత చనువుగా బిహేవ్ చేయదుగదా. ఇదంతా ప్రియతమ్ కూడా ఎంజాయ్ చేస్తున్నాడా? పెళ్ళి చేసుకోబోతున్న దాన్ని, నా ఎదురుగా ఇలా బిహేవ్ చేస్తుంటే నేనే మైనా అనుకుంటానేమో అని ఆలోచించడా? లేక అందరితోబాటు నేనూ ఇదంతా సిల్లీగా తీసుకుం టాననుకుంటున్నాడా? ఎలా సిల్లీగా తీసుకో వడం? అతడి స్పర్శాసుఖాన్ని ఆమె కోరుకుం టోందని. ఆమె చేష్టల వల్ల స్పష్టంగా తెలుస్తోన్నా ఏమీ తెలియని చిన్నపిల్లని ఎలా అనుకోవటం? అసలు ఈ పెద్దాళ్ళు మాత్రం ఎందుకర్థం చేసు కోరు? లేక అర్థమైనా బయటపడటం లేదా? ప్రీతి తల్లి బాధపడ్తుందేమోనని ఆమెని అవమానించిన ట్లుంటుందని అనుకుంటున్నారా?' ప్రమీల మన సులో ఆలోచనలు సుళ్ళు తిరుగుతున్నాయి.

మధ్యాహ్నం తలనొప్పని అన్నం తినలేదు. ప్రియతమ్ తల్లి ''చక్కని పిల్ల. ఏ దిష్టితగిలిందో'' అంటూ గుప్పెడు ఉప్పు తలచుట్టూ గుప్పిటతో తిప్పి, దిష్టి తీసి గ్లాసుడు పాలు తాగించి గానీ వద ల్లేదు. ఆవిడ అభిమానం అర్థమయినా ప్రీతి ప్రవర్త నని సమర్థించటం బాగా లేదు ప్రమీలకి.

పెళ్ళి మూడురోజుల్లో కొచ్చింది. దగ్గరి బంధువులు వచ్చేశారు. 'పల్లెటూరు కాబట్టి ముందుగా వచ్చారు. సిటీలో పెళ్ళంటే ఇంత హడా వుడీ, ముందుగా బంధువులరాక ఎక్కడుం టాయి?' అనుకుంది ప్రమీల. గదిలో పట్టెమంచం మీద అసహనంగా కదులుతోంది. ఆలోచనలతో హెడేక్ ఎక్కువవుతోంది. ఫ్రెండ్ హరిత మాటలు చెవిలో రింగుమంటున్నాయి. ''ప్రమీ! కొందరు వుమన్ వీక్‌నెస్ వున్న మగాళ్ళు అవకాశాల్ని వెదు

## తేడా

**బాలీవుడ్‌లో హీరోల ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది. అయితే కొంత మంది హీరోయిన్లు హీరోలకి ధీటుగా నటిస్తూ తమ కెరీర్‌లో ముందుకి దూసుకుపోతున్నారు. రవీనాటాండన్, ఐశ్వర్యారాయ్, ప్రీతీజింటా, ఊర్మిళా మతోండ్కర్, మనీషా కొయిరాలాతో పాటూ మరో ముద్దు గుమ్మ టాబూ కూడా వీరితో పోటీ పడుతోంది. 'నేను గత పది హేనేళ్ళుగా నటిస్తున్నాను. పోటీని నేనంతగా పట్టించుకోను. అప్పటికీ ఇప్పటికీ నా పెర్ఫార్మెన్స్‌లో చాలా తేడా కన్పిం చింది. పాత్రల ఎంపిక విషయంలో ఎన్నో అంశాలు ప్రభావితం చేస్తాయి. నేనైతే పాత్రల్ని సెలెక్ట్ చేసుకునేముందు నా వయసు, నా ఇమేజ్‌ని దృష్టిలో ఉంచుకుంటాను' అంటోంది టాబూ.**

...ని అనుభవించి ఆనందిస్తారు. కొందరు అంది వచ్చిన అవకాశాన్ని అనువైన పరిస్థితుల్లో తెలివిగా ఉపయోగించుకుని సుఖాల్ని దక్కించుకుంటారు. ఏం తొందరొచ్చింది? పెళ్ళాడడానికి? ప్రమీ! పెళ్ళి చేసుకోబోయే వ్యక్తి అలవాట్లు, అభిరుచులకన్నా, బలహీనతల్ని తెల్సుకోవటమే ముఖ్యం. అలవాటు మార్చొచ్చుగాని. బలహీనతల్ని మార్చలేం. అలాంటి బలహీనతే వున్న మా బావతో అక్కయ్య ఎలా కాపురం చేస్తోందోగానీ నేనైతే ఎప్పుడో 'గుడ్‌బై' చెప్పేసేదాన్ని''

''ప్రియతమ్ స్మార్ట్‌గా వుండటమే కాదు, రొమాంటిగ్గా, అమ్మాయిల నాకట్టుకునేలా మాట్లాడనూ గలడు. అన్నయ్య పెళ్ళిలో చూడలేదూ. టీనేజీ అమ్మాయిలంతా అతడి చుట్టూ ముగి ఆ పెళ్ళిలో ఎంతగా ఎంజాయ్ చేశారూ. 'కొంచెం ఓవర్ యాక్టివేమో అతడు' అని కూడా తననుకుంది. కానీ ఆ తర్వాత వదిన అతడి గురించి ఇంట్లో అన్నీ మాకు పాజిటివ్‌గా చెబుతూ వుండటంతో అతడి పట్ల మంచి ఇంప్రెషనొకటి ఏర్పడిపోయిందందర్లోనూ. ప్రమీల ఆలోచిస్తూనే, తనకి తెలీకుండానే నిద్రలోకి జారుకుంది. సాయంత్రం నాలుగ్గంటలకి నిద్ర లేచేసరికి ఆకాశం నల్లటి మబ్బులలముకుని చల్లటిగాలి వీస్తూ వర్షం వచ్చేలా వుంది. హాల్లో ఆడాళ్ళంత గాజుల ఒత్తుడి ముందు కూర్చుని, పెళ్ళికూతురికి

---

# సంచలనం

**ప్రశాంతంగా ఉన్న నదిలో రాయేస్తే ఏమవుతుంది? అలజడి రేగుతుంది. నిశ్శబ్దంగా ఉండే కెరీర్‌లో ఒకోసారి సంచలనం రేగుతుంది. అలాంటి పరిస్థితి నేహాది. 'దిల్' చిత్రంతో ఫేమ్‌లోకి వచ్చిన నేహా ఇప్పుడు మంచి గ్లామరస్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. తన తండ్రి, ఫ్రెండ్స్‌తో బాగా కలిసిపోతానని, వార్ని వదిలి ఉండలేనని చెబుతోంది నేహా. ఖాళీ సమయాల్లో ఇంగ్లీషు సినిమాలు చూసే నేహాకి వెజిటేరియన్ ఫుడ్ అంటే ఇష్టంట. ప్రతి చిన్నదానికి ఎమోషన్ అవ్వడం తన వీక్‌నెస్ అని చెప్పే నేహా స్నేహం అంటే ఇద్దరు వ్యక్తుల మధ్య ఉండే నమ్మకమైన బంధం అంటోంది.**



---

గాజులు వేయిస్తున్నారు. పనిలో పనిగా తాము వేయించుకుంటున్నారు. పల్లెటూర్లో పెళ్ళి ముందరదొక వేడుక.

వదిన వనజ కాఫీ పకోడీల ప్లేటుతో వచ్చి, ''ప్రమీ! ప్రియతమ్‌కి నువ్వు కాఫీ, టిఫిన్ తీసుకుని వెళ్తానన్నావుగా, కొబ్బరితోటకి వెళ్ళు. ఇదే మంచి ఛాన్స్. మళ్ళీ మీరు వంటరిగా కల్సుకునే ఛాన్స్ రాదు. ఇక ఎంగేజిమెంట్, ఆ తర్వాత పెళ్ళి. స్వీట్ నథింగ్స్ అన్నీ ఈరోజే చెప్పేసుకోండి'' ఆడబడుచుతో చిలిపిగా అంది.

ప్రమీల మనసులో ఒక ఆలోచన తళుక్కుమంది. సుప్రీతి కోసం ఇంట్లో వెతగ్గా, వెతగ్గా జామకాయలు కోస్తూ కనబడింది. ''ప్రీతీ! అసలు మీ బావ మనిద్దర్నీ రమ్మన్నాడనుకో. కానీ నాకు చాలా హెడేక్‌గా వుంది. కాఫీ, టిఫిన్ తీసుకుని పాలేరు కోటిగాడు అక్కడికి వెళ్తున్నాడు. నువ్వూ వెళ్ళి కాసేపు షికారు చేసి రాకూడదూ! ఇంట్లో ఎలాగూ బోర్ కొడ్తోందంటున్నావుగా'' అంది.

ప్రీతి ఆనందంగా ఆమె చేయి పట్టుకుని వూపేస్తూ ''థాంక్యూ ప్రమీలా! ఇప్పుడే రెడీ అవుతాను. ఇంట్లో కూర్చుని, నిజంగానే బోర్ కొట్టి ఛస్తున్నాను'' అంటూ ఇంట్లోకి తుర్రుమంది తూనీగలా.

'ప్రియతమ్ కంపెనీ అంటే చాలు. ఎగిరి గంతులేస్తుంది?' కొంచెం జెలసీగా అనుకుంది ప్రమీల.

'నా అనుమానం ఈరోజుతో తీరిపోవాలి' అని కూడా అనుకుంది. టైటగా వంటినంటి పెట్టుకున్న టాప్స్, మిడ్డీలోకి ఇన్ చేసి, పోనీ టెయిల్‌తో ఒత్తుగా లిప్‌స్టిక్‌తో ట్రిమ్‌గా తయారై వెళ్తున్న ప్రీతిని కనుమరుగయ్యే వరకూ చూస్తూనే వుంది ప్రమీల.

కాసేపాగి పెరటివైపు గుమ్మం లోంచి బైటకొచ్చింది ప్రమీల. చేల గట్ల మీంచి నడుస్తూ పచ్చటి పైర్లతో పైరగాలికి తలలూపుతున్న పంటచేలనూ, కనుచూపుమేర పర్చుకున్న పచ్చదనాన్నీ, పడ్తున్న చిరుజల్లునూ ఎంజాయ్ చేయలేకపోతోంది ప్రకృతి సౌందర్యానికి పరవశించగల హృదయమున్న ప్రమీల. ఆమె మనసులో ఒక్కటే ఆలోచన. 'ఇప్పుడే దృశ్యం చూస్తాను? ప్రియతమ్ నా అనుమానం నిజం చేస్తాడా? ఈ క్షణం నా అనుమానాన్నతడు వమ్ము చేయగల్గితే అతడితో పంచుకునే ఈ జీవితంలో మరి తనని అనుమానించదు. ఒకవేళ అలా కాకపోయినా తను బాధపడదు ఇలాంటి బలహీనతున్న వ్యక్తితో ఈ పెళ్ళి జరగనందుకు, జరగబోయే ప్రమాదాన్ని ముందే పసిగట్టగల అవకాశం ఇచ్చినందుకు భగవంతుడికి కృతజ్ఞతలు తెల్పుకుంటుంది' ఆలోచిస్తూ గమనించలేదు. వర్షం పెరిగింది. చిత్తడిగా తడిసిన చీర చలిగాలికి ఒంటికంటుకుని, కాళ్ళు కడ్డుపడ్తోంది. కొబ్బరితోటలోకి ప్రవేశించింది. వాళ్ళిద్దరూ కనబడలేదు. తోటకి ఆ చివరగా, కాపలా వున్న వాళ్ళు పడుకోడానిగ్గాను వేసిన తాటాకుల

గుడిసె వుంది. అందులో కుండతో మం ి నీళ్ళు, మంచం వుంటాయి. మ్లానమయి హృద యంతో, అడుగులు చప్పుడు సహిం ివినరా కుండా గుడిసె వెనుకవైపుకి వెళ్ళింది. ప్ప కిటికీ లాంటిదుంది. అక్కడే క్రింద దావున్న ి యి మీదె క్కితే గుడిసెలోపలున్న వాళ్ళిద్దరూ స్పష్ ంగా కనబ డతారు. ముందు తడిక తలుపు వేస ింది. ''ఏ దురుద్దేశమూ లేకుండా వర్షం నుం కి షెల్టర్ కోసమే ఈ గుడిసెలో కెళ్తే తలుపులోపల వేసుకోవా ల్సిన అవసరమేముంది? వూరికి దూ ంగా, నిర్జ నంగా వున్న ఈచోట, ఈదురుగాలి ర్గం చెట్టా పట్టా లేసుకుని చెలగాటమాడుతున్న అందమైన వాతావరణంలో, ఏ తప్పు చేసినా ఎ కీ తెలీని ఏకాంతపు భరోసాతో ఏ తప్పు చేయకు డదో, ఆ తప్పు చేస్తూ, ఎవరికి దొరక్కూడదో మెకే దొరి కిపోయారు వాళ్ళు. ఉరకలేస్తున్న వయ ంలో గాఢ పరిష్వంగంలో బుసలుకొడ్తూ వాళ్ళు, ి అనర్థం చూడకూడదని ఆశించిందో దాన్నే చు స్తున్న ఆవే శంతో సెగలు పొగలవుతూ ప్రమీల క్షణాలు ఆమెకి బరువుగా వాళ్ళకి వేడిగా దొర్లు న్నాయి. ఆవేశంతో ఆమె వక్షం ఎగసిపడ్తోం ి ఊపిరి సెగలు పొగలై రగుల్తోంది. రాయిమీంచ దిగి, గబు

క్కున తిరి వెళ్ళిపోదామనుకుంది. 'లేదు వెళ్ళ కూడదు. దరపాటుతో ఒక కన్నెపిల్ల శీలాన్ని పోగొట్టుకోకుండా ఆపాలి. మంచీ, చెడుల మధ్య నున్న రేఖ చెరిపేసి, అంది వచ్చిన అవకాశాన్ని అందంగా  చేసుకోబోతున్న ఈ నయవంచకు డికి బుద్ధి రావాలి' అనుకుంది.

ఆమె ంగా తోయటంతో వూడిపడింది తడిక తలుపు ఆ హఠాత్పరిణామానికి వులిక్కి పడి నివ్వెరపాటుతో విడివడ్డారు వాళ్ళిద్దరూ. ప్రీతి దుస్తులు సర్దుకుని, నిప్పులు కురిసే కళ్ళతో చూస్తున్న ప్రమీల ముఖమైనా చూడకుండా పరు గులాంటి నడకతో బయటికి గెంతింది. ప్రియతమ్ ''ప్రమీ! ఏమయిందంటే ప్రీతి వర్షానికి తడిసి వణుకుతో ... అసలు.. అసలు.. ఇలా జరుగుతుం



దనుకోలేదు. తనే తొందర పడింది. నేనెంత చెప్పినా విన లేదు. తను నన్ను టెంప్ట్ చేయటం, ఈ వాతావ రణం.. షిట్.. అంతా అను కోకుండా..'' తత్తరపడ్తూ అంటున్నాడు.

''స్టుపిడ్! పద్దెనిమిదేళ్ళ విచక్షణా జ్ఞానం వికసించని ఆమె తొందరపడటం కన్నా, దాన్ని నువ్వు క్యాష్ చేసుకోవాలనుకోవటం ఇంకా పెద్ద తప్పు. ఇంకా ఏం సమర్థించుకుంటావు? నా తప్పేం లేదు. ఆమె రెచ్చ గొట్టింది, చిచ్చు పెట్టానూ అంటావా? రేపు పెళ్ళ య్యాక ఇంకో అవకాశం వస్తుంది. వదులుకోలేక ప్రొసీడయ్యానంటావు. అసలు నీవంటి మగాళ్ళంతా ఇంతే. మేం చాలా మంచి పురుషపుంగవులం. తప్పని పరిస్థితుల్లో తప్పు చేశాం అని సమర్థించు కుంటారు. మీరు అవకాశాల్ని వెదుక్కోరు. అంది వచ్చిన అవకాశాల్నీ, సుఖాల్నీ వదులుకోరు. తప్పు చేసే అవకాశమున్నా, తప్పటడుగులు వేయనివాడే సత్పురుషుడు. అడ్డదారిలో సుఖాలు ఆహ్వానం పలుకుతున్నా, అర్ధాంగితో ఆరోగ్యకరమైన, ఆమో దమైన శృంగారాన్ని కోరుకునే వాడే జీవన సహచ రుడు కాగల్గుతాడు. నేను కోరుకునేది అలాంటి పురుషుడిని కానీ, నీలాంటి అవకాశవాదిని కాదు. నీ నిగ్రహశక్తిని పరీక్షించాలన్న వుద్దేశ్యంతో ఇలాంటి అవకాశాన్ని మీకు నేనే కల్పించాను. ప్రీతి నిన్నిలా టెంప్ట్ చేస్తుందనీ, తొందరపడ్తుందనీ నాకు ముందే తెలుసు. అదామె వయసు తప్పు. నువ్వు విచక్షణాజ్ఞానమున్న వాడివయితే ఆమె చెంప ఛెళ్ళు మనిపించి, కళ్ళు తెరిపించేవాడివి. నీవే కళ్ళు మూసుకుపోయి అంది వచ్చిన అవకాశాన్ని ఎంజాయ్ చేద్దామనుకున్నావు. ఎనీహౌ! ఈ పరీ క్షలో నువ్వోడిపోయి, నీలాంటి బలహీనుడికి భార్యనై, జీవితాంతం ఏడ్చే ప్రారబ్దం నాకు పట్ట కుండా చేసి నన్నుగెలిపించావు. మా అన్నయ్య పెళ్ళిలో ఏడాది క్రితం నన్ను చూసి తొలిచూపు లోనే ప్రేమించాననీ నేను లేకుండా బ్రతకలేననీ పెళ్ళంటూ చేసుకుంటే అది నాతోనేననీ అన్నావు. ఫలితంగా పెళ్ళి ద్వారా మనల్నొకటి చేసి మన జీవి తాల్ని పెనవేయాలనుకున్నారు పెద్దవాళ్ళు. ఈక్షణం నువ్వింకోలా బిహేవ్ చేసి వుంటే అదే జరిగేది. కానీ ఈ క్షణమే నీ బలహీనతనీ, తొందర పాటునీ, నాకు సాక్షాత్కరింపజేసి నన్ను కాపా డింది. వారం రోజులు ముందుగా నీ చెల్లెలి పెళ్ళికి వచ్చి నీ గురించి తెల్సుకోవాలనుకోవటం నా జీవి తానికో మంచి మలుపు. గుడ్‌బై! గుడ్‌బై ఫరెవ్వర్'' అతడా షాక్ నుండి తేరుకోకుండానే ఆమె చీకట్లో కల్సిపోయింది.

☆

## పాపులారిటీ

దీపం ఉండగా ఇల్లు చక్క బెట్టుకోవాలన్నది పెద్దల మాట. ఈ మాటని అక్షరాలా పాటిస్తు న్నారు ఇప్పటి హీరోయిన్లు. సెక్సీ హీరోయిన్ బిపాషాబసు కూడా తనకున్న ఇమేజ్‌ని వ్యాపా రంగా మ ర్చుకుంటోంది. 'నిజమే నేనో రెస్టారెంట్ ప్రారంభిస్తున్నాను. తారలతో పాటూ సామాన్యు ికి కూడా ఆరోగ్య స్పృహ కల్గించడానికి ఇది ఎంతగానో దోహదపడుతుంది. ఎందుకం ే ఇప్పుడు బ్యూటీపార్లర్లతో పాటూ స్లిమ్మింగ్ సెంటర్ల ప్రాధాన్యత బాగా పెరి గింది. ఆ ీర నియమాల విషయంలో అవగాహన పెరిగింది' అంటోంది. ముందు వెజిటేరి యన్ రెస్టా రెంట్‌ని ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తోందీ భామ. జాన్ అబ్రహాం ఎలాగూ ఆమెకి వె ్సంటే ఉంటాడు కదా నో ప్రాబ్లెం అంటున్నారు ఆమె సన్నిహితులు. బెస్టాఫ్ లక్!